రామప్ప కాలనీలోని సింగరేణి క్వార్టర్స్



రెంటు కట్టేది ఎప్పుడో..?!

- కార్మికేతరులకు సింగరేణి క్వార్టర్స్ కేటాయింపు
- అద్దె చెల్లించని ప్రభుత్వ ఉద్యోగులు
- పేరుకుపోయిన బకాయిలు
- వసూలు చేయడంలో సంస్థ అధికారుల అలసత్వం

కాకతీయఖని, ఏప్రిల్ 14: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్‌ను వినియోగిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అద్దె చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో బకాయిలు రూ.కోటికి పైగా పేరుకుపోయాయి. ఇప్పటికే సింగరేణి నష్టాల్లో ఉండగా అద్దెలు వసూలు కాకపోవడంతో ఆ సంస్థ మరింత కష్టాలు ఎదుర్కొంటోంది.

కార్మికుల కోసం సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియాలో 4,851 క్వార్టర్స్‌ను నిర్మించింది. 2016లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా ఆవిర్భావించిన క్రమంలో పలు సింగరేణి కార్యాలయాలతోపాటు కొన్ని క్వార్టర్స్‌ను ప్రభుత్వం అద్దెకు తీసుకుంది. సింగరేణి కార్యాలయాల భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. సింగరేణి కార్పొరేట్ అధికారులు విడిది చేసేందుకు నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను కలెక్టరేట్ కోసం తీసుకున్నారు. కొత్తగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణమైనప్పటికీ అద్దెకు తీసుకున్న భవనాన్ని సింగరేణికి అప్పగించలేదు. ఈ క్రమంలో సుమారు రూ.7లక్షల అద్దె బకాయిని సింగరేణికి చెల్లించాల్సి ఉంది. అలాగే సింగరేణి ఎంవీటీసీ కార్యాలయాన్ని ఎస్పీ కార్యాలయం కోసం వినియోగించుకున్నారు. ఎస్పీ కార్యాలయం నిర్మించుకున్నాక ఆ భవనాన్ని తిరిగి సింగరేణికి అప్పగించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కోసం తీసుకున్న సింగరేణి మినీ ఫంక్షన్‌హాల్ ఇప్పటికీ అందులోనే కొనసాగుతోంది. దీని అద్దె మాత్రం చెల్లిస్తున్నారని తెలుస్తోంది. అలాగే సింగరేణి డిస్పెన్సరీని జిల్లా కోర్టుగా మార్చుకుని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. వీరు ఎప్పటికప్పుడు అద్దె చెల్లిస్తున్నారని సమాచారం. సింగరేణి ఉద్యోగుల కోసం నిర్మించిన ఎన్‌ఏ టైప్ క్వార్టర్స్‌ను ఆర్డీవో క్యాంపు కార్యాలయం కోసం తీసుకున్నారు. ఎన్‌బీ టైప్ క్వార్టర్స్‌ను జడ్పీ క్యాంపు కార్యాలయానికి వినియోగిస్తున్నారు. అయితే... వీరు చెల్లించాల్సిన అద్దె బకాయిల వివరాలు బహిర్గతం చేయడంలో సింగరేణి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.



భూపాలపల్లి ఏరియా పైలట్ కాలనీలోని బ్యారేకులు



భూపాలపల్లిలోని రామప్ప కాలనీ ముఖద్వారం

కార్మికేతరులకే కేటాయింపులు

కార్మికుల కోసం సింగరేణి పలు రకాల క్వార్టర్స్‌ను నిర్మించింది. డబుల్ బెడ్‌రూంతో పాటు బ్యారెక్, చెమ్రీ, టీ-2, ఎంసీ, ఎండీ, ఎంబీ టైప్.. ఇలా మొత్తం 4851 క్వార్టర్స్ ఉన్నాయి. అయితే.. అత్యధికంగా కార్మికేతరులకే అద్దెకు కేటాయించినట్టు తెలుస్తోంది. అద్దెకు తీసుకున్న వారు ప్రభుత్వ ఉద్యోగులు కాగా వారికి హెచ్‌ఆర్‌ఏ వస్తున్నప్పటికీ సింగరేణికి రెంటు కట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కార్మికులకు కాదని ఇతరులకు క్వార్టర్స్ కేటాయించి, వాటికి సింగరేణి అధికారులు అద్దె వసూలు చేయకపోవడంలో తాత్సారం ఏమిటోననే చర్చ సాగుతోంది. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులను ఖాళీ చేయించి కార్మికులకు కేటాయించాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అద్దె తక్కువ ఉన్నందుకే..

సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్‌నుబట్టి అద్దెను నిర్ణయించింది. ఎంబీ టైప్ క్వార్టర్‌కు సుమారు రూ.9వేలు, చెమ్రీ టైప్ రూ.5వేల నుంచి రూ.6వేలు, ఎండీ టైప్ రూ.3వేలు, టీ-2 కార్వర్టర్స్‌కు రూ.2వేలు, బ్యారెక్స్‌కు రూ. వెయ్యి నుంచి రూ.1,500 అద్దెలు ఉన్నాయి. వీటికి కరెంటు, వాటర్ బిల్లులు అదనం. బయట కన్నా తక్కువ రెంటు ఉండటంతో ప్రభుత్వ ఉద్యోగులు సింగరేణి క్వార్టర్స్‌ను అద్దెకు తీసుకున్నట్టు తెలుస్తోంది. తమకు ప్రభుత్వం చెల్లిస్తున్న హెచ్‌ఆర్‌ఏ (హౌస్ రెంట్ అలవెన్స్) కన్నా సింగరేణి అద్దె తక్కువ ఉండటం కూడా ఒక కారణం.

గట్టిగా అడగలేక..

సింగరేణి సంస్థకు అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగులే అద్దె బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. అటవీశాఖ ఉద్యోగులు రూ.10లక్షలకు పైగా అద్దె చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. భూసేకరణ విషయంలో పోలీసు, అటవీ, రెవెన్యూ శాఖల ఉద్యోగులతో అవసరాలు ఉండటంతో వారిని సింగరేణి అధికారులు అద్దెను గట్టిగా అడగలేని పరిస్థితిలో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నిబంధనలకు నీళ్లు

కార్మికులకు కాకుండా ఇతరులకు క్వార్టర్స్ కేటాయించాలంటే గతంలో జీఎం(ఎస్టేట్), జీఎం(పర్సనల్), డైరెక్టర్(పా) అనుమతులు తప్పనిసరి. ప్రస్తుతం ఏరియా కమిటీని ఏర్పాటు చేసుకుని ఇష్టమొచ్చినట్టు కార్మికేతరులకు క్వార్టర్స్‌ను కేటాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అలాగే కార్మికేతరులకు క్వార్టర్స్ అలాట్ చేస్తే ఆరు నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకోవాల్సి ఉండగా, ఆ నిబంధనను కూడా గాలికి వదిలేసినట్టు తెలుస్తోంది.

ఫారెస్టు అధికారి ఓవరాక్షన్

అటవీ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి సింగరేణి యాజమాన్యం తనకు కేటాయించిన క్వార్టర్‌ను తన వద్ద పనిచేస్తున్న వ్యక్తికి ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అంతటితో ఆగకుండా మరో క్వార్టర్‌ను ఆ అధికారి ఆక్రమించుకోవడం చర్చనీయశమైంది. ఆయనకు కేటాయించిన క్వార్టర్‌కు ఇప్పటికే రూ. 1.40 లక్షకు పైగా అద్దె బకాయి ఉన్నట్లు సమాచారం. దానికి తోడు అక్రమించుకున్న క్వార్టర్‌కు సైతం అద్దె చెల్లించడం లేదని తెలుస్తోంది. సింగరేణి అధికారులు ఆ అధికారిని అద్దె చెల్లించాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. ఆ అధికారిని చూసుకొని కింది స్థాయి ఉద్యోగులు సైతం అద్దె చెల్లించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడు బంద్‌కు మావోయిస్టుల పిలుపు



అంకన్నగూడెం వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 14: ఛత్తీస్‌గఢ్ సరిహద్దు వెంకటాపురం శివారులో ఈనెల 6న జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ ప్రకటన విడుదలైంది. విప్లవ పోరాటాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న హత్యాకాండను ప్రజలంతా ఖండించాలని కోరారు. గ్రేహౌండ్స్ పోలీసులు చేసిన బూటకపు ఎన్‌కౌంటర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

వెంకటాపురం(నూగూరు): మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు మండలంలో ఆదివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలోని పోలీసులు వాజేడు, చర్ల ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల వద్ద నుంచి పూర్తి సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో కొత్తవ్యక్తుల సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

- మహదేవపూర్: మండలంలో కాళేశ్వరం సమీపంలోని తెలంగాణ-మహారాష్ట్ర అంతర్రాష్ట్ర వంతెన సమీపంలో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ నేతృత్వంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర వైపు వెళ్తున్న, తెలంగాణాకు వస్తున్న ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు.

అమ్మను దూషిస్తోందని..

- నానమ్మను కత్తితో పొడిచిన మనవడు
- ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి
- కేసు నమోదు చేసిన పోలీసులు
- జనగామ జిల్లాలో దారుణ ఘటన

జఫర్‌గడ్, ఏప్రిల్ 14: తల్లిని తరచుగా దూషిస్తూ గొడవ పెట్టుకుంటోందని ఆగ్రహించిన 13 ఏళ్ల మనవడు.. 65 ఏళ్ల వయసున్న నానమ్మను కత్తితో పొడిచి చంపిన దారుణ ఘటన జనగామ జిల్లాలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జఫర్‌గడ్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులకు ఓ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉండగా అందరి వివాహాలు చేశారు. కొడుకు సుమారు పదేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. అప్పటికే ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పటి నుంచి కోడలు, ఇద్దరు మనవళ్లతో కలసి అందరూ ఒకే ఇంట్లో ఉంటున్నారు. వ్యవసాయంతో పాటు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే కొన్నాళ్లుగా అత్తాకోడళ్ల మధ్య కుటుంబ సమస్యలపై తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి కూడా పరస్పర దూషణలతో తీవ్రంగా గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన చిన్న మనవడు కత్తితో నానమ్మ ఛాతీపై పొడిచాడు. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగి ఆమె కింద పడిపోయింది. కుటుంబీకులు వెంటనే అదే రాత్రి హనుమకొండ ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే చనిపోయింది. ఆలస్యంగా సమాచారం అందుకున్న వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాశ్, జఫర్‌గడ్ ఎస్సై శీలం రవియాదవ్ ఆదివారం ఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

సొంతగూటికి రాజయ్య

- కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 14: స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఎట్టకేలకు సొంతగూటికి చేరుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో ఆదివారం సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో రాజయ్య అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టికెట్ రానందుకు నిరసనగా ఫిబ్రవరి 3న బీఆర్‌ఎస్ పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వారం రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర అనుచరులు రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి

మిగతా 8వ పేజీలో..

జయహో అంబేద్కర్

- ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జయంతి
- నివాళులు అర్పించిన ప్రముఖులు



భూపాలపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ములుగు కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు అంబాల చంద్రమౌళి, పుల్లా ప్రేంసాగర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమరయ్య, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, బౌద్ధ మహాసభ నాయకులు శ్యాం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ అందరి వాడని, ఆయన రచించిన భారత రాజ్యాంగంపైనే ఈ దేశ భవిష్యత్, అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు పాల్గొని నివాళులు అర్పించారు.

అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం : ములుగు కలెక్టర్

ములుగు కలెక్టరేట్ : అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చిత్ర పటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ భవిష్యత్తు అవసరాలను ముందే అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్‌జీ, షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్‌కుమార్ పాల్గొన్నారు. విద్యాశాఖ కార్యాలయం లో జరిగిన జయంతి వేడుకల్లో అంబేద్కర్ విగ్రహా నికి డీఈవో జి.పాణిని పూలమాల వేసి నివాళులర్పించారు.



వాగ్వాదం చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కొండా వర్గీయుల హల్‌చల్

పరకాల పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ స్థాయి సన్నాహక సమావేశంలో కొండా వర్గీయులు హల్‌చల్ చేశారు. అరగంట పాటు 'జిల్లా టైగర్ కొండా మురళి' అంటూ నినాదాలు చేస్తూ స్టేజీపైకి దూసుకెళ్లారు. పక్కనే ఉన్న పోలీసులు కల్పించుకొని కాంగ్రెస్ నాయకుడు గజ్జి విష్ణుతోపాటు కొండా వర్గీయులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. స్టేజీపై ఉన్న డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆందోళన చేసిన గజ్జి విష్ణును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గజ్జి విష్ణును విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ధర్నాకు ఉపక్రమించడంతో వెంటనే పోలీసులు చేరుకొని ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఆందోళన చేస్తే కేసులు పెడతామని పంపించారు. చివరకు గజ్జి విష్ణును విడిచిపెట్టారు.

బీజేపీకి మళ్లీ అధికారమిస్తే అంధకారమే..

- రాజ్యాంగాన్ని మారుస్తారు..
- అంబేద్కర్ విగ్రహాలను తొలగిస్తారు..
- ఇంటి ఆడబిడ్డగా ఆదరించండి..
- కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య
- పరకాలలో వరంగల్ లోక్‌సభ స్థాయి సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య

పరకాల, ఏప్రిల్ 14: బీజేపీకి మళ్లీ అధికారం ఇస్తే దేశం అంధకారం అవుతుందని వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ రాజ్యాంగాన్ని రద్దు చేయడంతోపాటు అంబేద్కర్ విగ్రహాలను తొలగిస్తారని తెలిపారు. ఆదివారం పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాలులో లోక్‌సభ సన్నాహక సమావేశం పరకాల నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సమావేశానికి లోక్‌సభ ఇన్‌చార్జిగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య పాల్గొని మాట్లాడారు. రాముడు అందరి దేవుడని, బీజేపీ వారికే మాత్రమే దేవుడు కాదని పేర్కొన్నారు. కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్నా బీజేపీ రాష్ట్రానికి ఏమీ చేయలేదన్నారు. బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ తన వ్యాపారాలను పెంచుకునేందుకు రైతులను ఇబ్బంది పెట్టింది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. రమేశ్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌కు అభ్యర్థులు కరువయ్యారని, అందుకే సుధీర్ కుమార్‌ను నిలబెట్టారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని ఆమె కోరారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే ఐదు హామీలు అమలవుతాయని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తనకేమీ కొత్త కాదని, ఎనిమిదేళ్లుగా మహిళలకు, పిల్లలకు ఆరోగ్యపరంగా ఎన్నో సేవలు అందిస్తున్నానని కావ్య తెలిపారు. ఎంపీగా గెలిచాక కేంద్రం నిధులతో వరంగల్ ప్రాంతాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తనతో పాటుగా రాష్ట్రంలో 14 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చూడాలని అన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి లోక్‌సభ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, యశస్వినిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, గన్నోజు శ్రీనివాసాచారి, మొలుగూరి భిక్షపతి, కట్కూరి దేవేందర్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, పంచగిరి జయమ్మ, సోదా రామకృష్ణ, పూజారి సాంబయ్య, గోల్కొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ఉష్ణోగ్రత | గరిష్ఠం : 38.0°C | కనిష్ఠం : 24.5°C

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్వా పార్క్, జనరల్4/1,TTC, దానే బేలాపూర్ రోడ్,మన్పేలిసవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 23-04-2024 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.1-8-588,3వ అంతస్తు,వైష్ణవి హీరో హొండా షో రూమ్ పైన,నక్కలగుట్ట, హైన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2310030016	ERROLLA NARSIMHULU	CDPRKPJ2307190008	MORRI RAVI
CHRILPJ2310030002	RAGHU CHARY POLOJU	ALERPJ2310190007	KAMSANI BALAKRISHNA
MLUGUPJ2310030007	SHYAM GUNDE	CHRILPJ2310190014	ROHIT PARIHAR
GHNPRPJ2310030001	MOUNIKA BHUKYA	CHRILPJ2310190011	KISHAN AMMULA
HUZRDPJ2310040004	CHILUMULLA BABU	BHPLEPJ2307190011	ARUNA GUDIKANDULA
ALERPJ2310040001	MEKALA BHANU	HANDAPJ2307190003	VIJAYA BOTLA
CHRILPJ2310040009	RAGHU CHARY POLOJU	MABOBPJ2310190009	VENKANNA BHUKYA
CHRILPJ2307050008	JAKKU SRISAILAM	WARN1PJ2310190004	CHATHARAJU MADHU
ALERPJ2310050003	VENKATESH AKULA	MLUGUPJ2307200005	MALLIAHA ANTRANGAM
ALERPJ2310050004	RAPAKA KISTAIAH	MLUGUPJ2307200020	SANTHOSH MALLEBOINA
CHRILPJ2310050010	ERRAVELLY BHIXAPATHI	CHRILPJ2310200016	THALLAPALLY BALAMANI
CDPRKPJ2307050003	PALLATI SARAIAH	CDPRKPJ2310200001	KANNOJU SHARATH
MLUGUPJ2307050017	MAHENDER KASUVOJULA	HUZRDPJ2310210006	SOLANKI HYAM JI
MLUGUPJ2307060007	VENKATESH BURRI	CDPRKPJ2310210011	PEMBARTHI HARISH
WRNG4PJ2310060001	JAKKA RAJESH	WRNPTPJ2310210012	DOMMATI NAGARAJU
ALERPJ2310060006	CHOWDABOYINA SWAMI	CHRILPJ2310210010	BARMA RAJA MALLAIAH
CHRILPJ2307070006	MEDABOINA PEDDMA	WRNG4PJ2310210001	KUMARSWAMY PATRI
WRNG4PJ2310090006	PRABHAKAR VARKALA	CHRILPJ2310210016	RAJESH BABBURI
BHPLEPJ2310090019	BANOTH SHEKHAR	WARN1PJ2310210002	NARESH PEDDAGONI
WRNL3PJ2310090004	PINNOJU SATHISHBABU	WRNL3PJ2310210002	KAMALKUMAR SANGARABOINA
TBHUPPJ2310100001	NAVEEN JINUKALA	CDPRKPJ2307220008	JANNU SAMMAKKA
CHRILPJ2310100007	LINGAIAH KARRE	WARN2PJ2310240002	AFWAAN MOHAMMAD
CHRILPJ2307100007	CHUNCHU RAKESH	CHRILPJ2310240006	RAMESH GAGILLAPURAM
JMKNTPJ2310100003	KUMAR REGULA	MLUGUPJ2310250007	SHRAVANI LOKULA
CHRILPJ2310100010	VELUPULA POCHAMMA	CHRILPJ2310250016	Yellam Chennamallu
MABOBPJ2301100011	UPENDAR DEEKONDA	BHPLEPJ2307250004	POCHAIAH KALNENI
MLUGUPJ2307110015	RAVINDER GUMMADI	MLUGUPJ2310260004	SRIMATHI ALLEPU
JNGONPJ2310110003	GUGULOTHU SRINIVAS	MLUGUPJ2310270002	LATHA PINNINTI
KZIP1PJ2310120005	KUMAR CHINTALA	TRMLGPJ2310270002	KUMAR KADARI
WRNPTPJ2310120010	PRABHAKAR GUGULOTHU	MLUGUPJ2310270031	RAKESH PANCHALA
WRNPTPJ2310120011	PRABHAKAR GUGULOTHU	CHRILPJ2310280014	MOHAMMED TAJUDDIN
MLUGUPJ2307120017	GUNDU LENIN	THRURPJ2310280007	SANDEEP NAKKA
TMULUPJ2310140002	NIRATI SATHISH	PLKTYPJ2310280004	YADAGIRI YATHAM
CHRILPJ2310140006	ARUTLA LATHA	MLUGUPJ2307280006	SURESH BADDULA
MABOBPJ2307140016	SURESH VANKUDOTH	TMULUPJ2310280001	ARUN KUMAR
CHRILPJ2307140019	GARNEPALLY HAMSA	BHPLEPJ2310300023	RAMESH BHOGAM
TMULUPJ2310140001	NIRATI SATHISH	TWARAPJ2310300001	DEVENDER PASUPUNUTI
CHRILPJ2307140016	ALDEY LAVANYA	ALERPJ2310300013	MADHU VADLA
MABOBPJ2310160017	SRINU BHUKYA	JMKNTPJ2310300003	RAVI EDUMULLA
MLUGUPJ2310160011	RAMESH SAMPANGI	BHPLEPJ2310300006	MOODIKE LAVANYA
WRNL3PJ2310160003	KAMALKUMAR SANGARABOINA	ALERPJ2310300011	CHOWDABOINA KANAKAIAH
CHRILPJ2310170001	VOGGU SAMPATH KUMAR	BHPLEPJ2310300001	AJMIRA RAMBABU
PLKTYPJ2307170002	PARSHARAMULU REGULA	HUZRDPJ2310310006	POTHARABOINA SRIDHAR
CHRILPJ2310180004	KRISHNA ALDEY	MABOBPJ2310310003	KATHI PRAVEEN KUMAR
CHRILPJ2310180003	RAYARAPU AMBADAS	KZIP1PJ2310310010	KISHORE KUMAR BANOTH
TMULUPJ2310180001	ARUN KUMAR	KZIP1PJ2310310009	SABIRA BEGUM
WRNPTPJ2310180002	ESURAM SRUJAN KUMAR	MABOBPJ2310310020	RUDAVATH HACHU
CHRILPJ2310180005	OGGU RAJU		
BHPLEPJ2310180019	PINNINTI MANIDEEP		
CHRILPJ2310180012	VENKATAIAH SHIKA		

వేలం తేది: 24-04-2024 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 11-4-12/15,ఎస్.బి.ఐ బిల్డింగ్, 2వ అంతస్తు, వైరా రోడ్ ,ఖమ్మం.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MARPDPJ2310030002	RAVI ERROJU	MARPDPJ2307140002	VIJAYA GUGULOLTHU
MARPDPJ2307050008	BALU BHANOTH	MARPDPJ2307170002	SUMAN BHUKYA
MARPDPJ2307110001	VODELA SUDHA	MARPDPJ2307210002	TURAKA LINGAIAH
MARPDPJ2307110005	ESARAPU DURGAIAH	MARPDPJ2307240015	BHUKYA SRINU
MARPDPJ2307120007	HARI JERPULA	MARPDPJ2307310009	IRUGU LAKASHMAIAH
MARPDPJ2307130005	KOTA UPENDAR		

వేలం సమయం: 11.00 A M మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ ఎం.సురేష్ కుమార్ ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.04.2024
స్థలం: వరంగల్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మైనారిటీ నిరుద్యోగులకు చక్కటి అవకాశం

వడ్డెపల్లి, ఏప్రిల్ 14 : మైనారిటీల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించి అమలు చేస్తోంది. పోటీ పరీక్షల కోసం మైనారిటీ ఉద్యోగులకు ఉచిత శిక్షణను ఇస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. యూపీఎస్సీ- సీఎస్ఏటీ- 2025 పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తుంది. రిజర్వేషన్ల నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో దివ్యాంగులకు 5 శాతం సీట్లను కేటాయించారు.

దరఖాస్తు చేసుకునే విధానం

యూపీఎస్సీ (సీఎస్ఏటీ- 2025) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్టులో ప్రవేశం కోసం అన్ని జిల్లాల్లోని సాధారణ/ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఈ నెల 22 లోగా ఆన్‌లైన్ లో గిగిగ్వి.టుట్యజీట్ట జ్యూబ్ప్య.చిజుజౌరి.జీ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి. స్ర్కీనింగ్ టెస్టు ఈనెల 28న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలల్లో నిర్వహిస్తారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మేన శ్రీను, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి



ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని జిల్లాలోని మైనారిటీస్ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. డిగ్రీ పూర్తి చేసిన సాధారణ, ప్రొఫెషనల్ అభ్యర్థులు ఈ నెల 22 లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలి. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన నిర్వహిస్తారు. ఈ నెల 28న నిర్వహించే స్ర్కీనింగ్ టెస్టులో మైనారిటీ అభ్యర్థులు పాల్గొనాలన్నారు. వివరాలకు ఫోన్ నంబరు : 040- 23236112 లో సంప్రదించాలి.

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RE RELEASING ON 19TH APRIL



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30
(special morning Show)
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



PRK FILMS 8919077130/9154578901

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల




SRI VEERABHADRA FILM DISTRIBUTORS

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట | లక్ష్మీకళ సినిప్లెక్స్ ఎ/సి - మూసాపేట
మరియు మీ అభిమాన థియేటర్లలో
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



SRIMANI ENTERTAINMENTS 9849703118

WATCH LOVE GURU AND WIN A FAMILY TRIP



STAND A CHANCE TO WIN AN ALL PAID TRIP WITH YOUR FAMILY
(offer applicable from 14-04-2024 onwards)
NOW IN CINEMAS

సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH) 9296509333

BLOCKBUSTER RATINGS FOR THE BLOCKBUSTER BOYS



NOW IN THEATRES

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కడియం కావ్యకే మా మద్దతు


ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన దళిత సంఘాల నేతలు

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 14 : వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు తెలంగాణ మాదిగ దండోరా, టీఎమ్మార్పీఎస్, తెలంగాణ బైండ్ల సంఘం, మాల మహానాడు నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న తెలిపారు. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో కలిసి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించి మంద కృష్ణ మాదిగకు తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. వర్గీకరణ పేరుతో మాదిగలను, మాదిగ ఉప కులాలను మంద కృష్ణ మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ జాతికే ద్రోహం చేయాలని చూస్తున్నారని, దేశ వ్యాప్తంగా దళితుల ఊచ కోతకోస్తున్న బీజేపీ పంచనచేరి ఏ విధంగా ఓటు అడుతున్నాడో చెప్పాలని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని దేశాన్ని మతతత్వ పార్టీ నుంచి కాపాడుకోవాలని కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు జన్ను కనకరాజు, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం, రాష్ట్ర అధ్యక్షుడు కోరిపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మారావు, బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అదుళ్ల గౌరిశంకర్, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పసుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

SENSATIONAL HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.25pm	ఎం.పి మాల్ - కాచిగూడ 1.40pm
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm	జీఎస్ఎమ్ - మదీనగూడ 5.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm	సెక్లిప్ సత్య - కవాడిగూడ 4.30pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.50pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.35pm
ఇఫ్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm
గలేరియా - పంజాగుట్ట 1.25pm	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.20pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.15pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 5.20pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.35pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 2.40pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.55pm	సినీటౌన్ - మియాపూర్ 4.40pm
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 4.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.15pm	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15am
ఎస్‌బి నోవా - మల్లాపూర్ 4.30pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 11.30am
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

క్రీడలపై కుట్ర



హనుమకొండ జేఎన్ఎస్‌లోని హ్యాండ్‌బాల్ మినీ స్టేడియం

- అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు చుక్కెదురు
- స్పోర్ట్స్ హాస్టల్ నుంచి తరలించేందుకు ప్రయత్నాలు
- అంతర్మథనంలో క్రీడాకారులు.. ఖండిస్తున్న క్రీడా సంఘాలు
- ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి



హనుమకొండ జేఎన్ఎస్‌లోని రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 14 : అథ్లెటిక్స్ హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ హాస్టల్ అందని ద్రాక్షగా మారుతోందనే సమాచారంతో అంతర్మథనం చెందుతున్నారు. యేళ్లతరబడి అథ్లెటిక్స్ హ్యాండ్‌బాల్ క్రీడల్లో అద్భుత ప్రతిభ చాటుతూ స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించినక్రీడాకారులను ఇక్కడి నుంచి తరలించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలతో ఆందోళన చెందుతున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆదేశాలతో రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లోని అథ్లెట్లకు వేరే ప్రాంతాలకు పంపించే యోచనలో స్పోర్ట్స్ అధికారులు ఉన్నట్లు తెలిసి క్రీడాకారులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల కేంద్రంగా పేరుగాంచిన హనుమకొండలోని రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ తీరుపై జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు స్పందించాలని పలు క్రీడా సంఘాల బాధ్యులు వేడుకుంటున్నారు.

తరలింపు ఆలోచన

హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూస్టేడియం (జేఎన్ఎస్)లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ(డీఎస్ఏ) ఆధ్వర్యంలో మూడు దశాబ్దాల నుంచి రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ ఆధారంగా రాణించిన క్రీడాకారులకు వసతి కల్పిస్తూ క్రీడల్లో శిక్షణ అందిస్తోంది. అయితే జిమ్నాస్టిక్ క్రీడాకారులను మినహాయించి అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులను వేరే ప్రాంతాలకు తరలించే ప్రయత్నం జరుగుతోందనే వాదనలతో క్రీడాకారులు ఆందోళన చెందుతున్నారు అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడలను హాస్టల్ నుంచి తొలిగించి వాటి స్థానంలో మరో రెండు క్రీడలను అనుమతించే అవకాశం ఉందని పలువురు క్రీడా సంఘాల సభ్యులు అనుమానంవ్యక్తం చేస్తున్నారు.

కొందరి కుట్ర

కొందరు వ్యక్తులు తమకు అనుకూలంగా ఉన్న క్రీడలను హాస్టల్‌లో వసతి కల్పించాలనే దురాలోచనతోనే అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ హాస్టల్ ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా స్పోర్ట్స్ హాస్టల్‌లో అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు అనుమతి ఇవ్వకపోవడంతో ఇంతకాలం శిక్షణ పొందిన క్రీడాకారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. దీనిపై స్పోర్ట్స్ అధికారులు పునరాలోచన చేయావలసిన అవసరం ఉందని, లేదంటే నిరసనలకు శ్రీకారం చుడతామని క్రీడాకారులు, క్రీడాసంఘాల బాధ్యులు హెచ్చరిస్తున్నారు.

30 ఏళ్ల కిందట

30 ఏళ్ల కిందట టీడీపీ హయాంలో జిల్లాకు చెందిన అప్పటి మంత్రి దాస్యం ప్రణయ్‌భాస్కర్ ప్రత్యేక చొరవతో జేఎన్ క్రీడా మైదానం అభివృద్ధితో పాటు క్రీడాకారులకు భోజన, బస వసతి కల్పించడానికి రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌ను నిర్మించారు. జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు వసతితోపాటు పౌష్టికాహారం, అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందిచండం కోసం ఉమ్మడి జిల్లా కేంద్రంగా స్పోర్ట్స్ హాస్టల్ నిర్మించారు. 9 ఏళ్ల వయస్సులోనే క్రీడాకారుల కోసం యేటా డీఎస్ఏ ఆధ్వర్యంలో రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ప్రవేశాలు కల్పిస్తోంది. డీఎస్ఏ ఆధ్వర్యంలో బ్యాటరీటెస్టులు నిర్వహిస్తూ ప్రతిభ ఆధారంగా స్పోర్ట్స్ హాస్టల్‌కు క్రీడాకారులను ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన క్రీడాకారులుకు మౌలిక వసతులతోపాటు శిక్షణ అందింస్తోంది. నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ క్రీడాకారుల కు బాసటగా నిలుస్తూ.. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో తాత్కాలిక డీఎస్ఏ కోచ్‌ల పర్యవేక్షణలో జేఎస్ఎస్‌లోని వివిధ మైదానాల్లో పలు క్రీడాంశాలలో శిక్షణను అందిస్తోంది. అలాగే రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో పౌష్టికాహారంతో పాటు క్రీడా దుస్తులు, వసతి సౌకర్యాలను అందిస్తోంది. ప్రధానంగా అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, జిమ్నాస్టిక్స్ క్రీడలతోపాటు పలు క్రీడాంశాలలో ఓనమాలు నేర్చుకొని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. స్పోర్ట్స్ కోటాలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వందలాదిగా ఉద్యోగాలు పొందారు.

మాకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదు..
జి.అశోక్‌కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి



రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో వసతి పొందుతున్న అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులను వేరే చోటికి తరలించాలని మాకు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు అందలేదు. ఇటీవల హైదరాబాద్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆధ్వర్యంలో సమావేశం జరిగింది వాస్తవమే. అందులో ఇక్కడి క్రీడాకారుల ప్రతిభ, స్పోర్ట్స్ హాస్టల్ నిర్వహణ వంటి అంశాలపై చర్చ జరిగింది.

క్రీడాకారులకు నష్టం జరుగుతుంది..
బైరబోయిన కైలాస్ యాదవ్, వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో వసతి పొందుతున్న అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులను వేరే చోటికి తరలిస్తే తీవ్ర నష్టం జరుగుతుంది. క్రీడాకారులను ఉన్న ఫలంగా హాస్టల్ నుంచి పంపించే ప్రయత్నం సరైందికాదు. అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారుల మనోవేదనను అర్థం చేసుకొని జిల్లా క్రీడాశాఖ అధికారులు సాట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి హాస్టల్‌ను క్రీడాకారులను వేరే చోటుకు తరలించకుండా పునరాలోచన చేయాల్సి ఉంది.

తరలించే ప్రయత్నం సరైందికాదు
ఇండ్ల నాగేశ్వర్‌రావు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు



రీజినల్ స్పోర్ట్స్‌హాస్టల్‌లో అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ క్రీడాకారులను వేరే ప్రాంతాలకు తరలించే ప్రయత్నం సరైందికాదు. దీనిని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. అందుబాటులో ఉన్న అకాడమీ, స్పోర్ట్స్ హాస్టల్‌లో మౌలిక వసతులను కల్పించకుండా కొందరు స్వార్థపరులు క్రీడాకారులను అంధకారంలోకి తీసుకపోయే ప్రమాదం ఉంది. నగరంలో నూతన అకాడమీల ఏర్పాటుకు స్పోర్ట్స్ అధికారులు, మంత్రులు కొండా సురేఖ, సీతక్క కృషి చేయాలి.

కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు

- ఏఐఆర్ మాజీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి


ఆల్ ఇండియా రేడియో జర్నలిస్టులతో జైపాల్ రెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఓరుగల్లు నగరం కళాకారులకు పుట్టినిల్లని ఆల్ ఇండియా రేడియో మాజీ ఉపసంచాలకుడు చల్లా జైపాల్ రెడ్డి అన్నారు. వరంగల్ రేడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు మోటే చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ రేడియో కేంద్రం ఎంతోమంది కళాకారుకులకు అవకాశం కల్పించిందని అన్నారు. ఎంతో మంది వ్యాఖ్యాతలు ఇక్కడ పని చేసి పేరు ప్రతిష్ఠలు సంపాదించారని అన్నారు. వ్యాఖ్యాతలకు గతంలో ఉన్న కార్యక్రమాలు ఇప్పుడు లేవని, అలాగే వ్యాఖ్యాతల కార్యక్రమాలు అప్పటి కంటే ఇప్పుడు తగ్గాయని అన్నారు. చక్కటి స్వరంతో కార్యక్రమాలను వ్యాఖ్యాతలు విజయవంతం చేస్తున్నారని అన్నారు. వరంగల్ రేడియో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రిటైర్డ్ సీనియర్ వ్యాఖ్యాతలు నెల్లుట్ల సంధ్య, మొగిలిచెర్ల జనార్దన్‌లను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. తమ సేవలను గుర్తించి సన్మానం చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. అలాగే రేడియోతో ఉన్న 30 యేళ్ల అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేడియో జర్నలిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం, గౌరవ సలహాదారు డాక్టర్ ఎల్లయ్య, అసోసియేషన్ నాయకులు ఓదెల కృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్, రామక్రిష్ణ, డాక్టర్ శ్రీనివాస్, పంకజ్ మోహన్, స్వప్న, స్వాతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ పొల్యూషన్ బైక్ స్వాధీనం

వరంగల్ క్రైం, ఏప్రిల్ 14 : సౌండ్ పొల్యూషన్ సైలెన్సర్ బైక్ వాడి అతివేగంతో వెళుతున్న వినయ్‌తేజరెడ్డి అనే విద్యార్థిపై కేయూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం సౌండ్‌తో కూడిన సైలెన్సర్ కలిగిన బుల్లెట్‌పై అతివేగంగా వెళుతున్న విద్యార్థిని భీమారం జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. బుల్లెట్ స్వాధీనం చేసుకుని విద్యార్థిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రెడ్డిపురం కుంటలో మునిగి యువకుడి మృతి


వాజీద్ మృతదేహం

వరంగల్ క్రైం, ఏప్రిల్ 14 : కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెడ్డిపురం కుంటలో మునిగి యువకుడు మరణించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. హనుమకొండ అగ్నిమాపక శాఖధికారి నాగరాజు కథనం ప్రకారం.. రెడ్డిపురం కుంటలో ఈత కోసం దిగిన యువకుడు మునిగిపోయాడని వచ్చిన సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. బోటు సహాయంతో కుంటలో గాలించగా గంట తర్వాత మృతదేహం లభించింది. యువకుడి ఆచూకీకోసం ఆరాతీయగా రాయపురకు చెందిన వాజీద్ (25)గా గుర్తించారు. కాగా, విచారణ కోసం స్థానిక పోలీసులకు మృతదేహన్ని అప్పగించినట్లు ఫైర్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. మృతదేహన్ని వెలికితీయడంలో హనుమకొండ అగ్నిమాపకశాఖధికారి నాగరాజుతోపాటు వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ రవీందర్, హనుమకొండ, వరంగల్ ఫైర్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

- రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు
- రత్నగిరిలో విషాదం


రాహుల్ (ఫైల్)

భీమదేవరపల్లి, ఏప్రిల్ 14 : భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన బానోతు రాహుల్ (15) అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం తన అమ్మమ్మ గారి ఊరు సిద్దిపేట జిల్లా జిల్లెలగడ్డకు వెళ్లి రాహుల్ తిరిగి వస్తున్నాడు. భీమదేవరపల్లి మండలం మంగళపల్లి శివారులో ట్రాక్టర్ డ్రైవర్ ఆకస్మాత్తుగా మూల మలుపు వద్ద తిప్పడంతో రాహుల్ ద్విచక్రం వాహనానికి ట్రాక్టర్ తగిలి రాహుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాహుల్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ రాహుల్ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు. రాహుల్ 2024 మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తు న్నాడు. మండలంలోని వంగర హైస్కూల్లో పదో తరగతి చదివి పరీక్షలు రాశాడు. 15ఏళ్ల బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు.

నీరుకుళ్లలో సంచరిస్తున్న పునుగు పిల్లలు

- జూపార్క్‌కు తరలించిన ఫారెస్ట్ అధికారులు


బకెట్‌లో దూరిన పునుగు పిల్లి

ఆత్మకూరు, ఏప్రిల్ 14 : అరుదైన పునుగు పిల్లులు నీరుకుళ్ల గ్రామానికి చెందిన పంచి నేని రాజేశ్వరరావు ఇంట్లో ఆదివారం దర్శనమిచ్చాయి. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో తన ఇంటికి ఉదయం పునుగు పిల్లి కుక్కలను చూసి ఇంట్లోకి వచ్చిందన్నారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వచ్చి పునుగు పిల్లి అని నిర్ధారించుకుని, బంధించి వరంగ ల్ జూపార్క్‌కు తరలించారు. మరొకటి చెట్ల పొదల్లోకి పారిపోగా కుక్కలు వెంబడించడంతో పారిపోయిందన్నారు. గత వారం క్రితం కుక్కలు వెంబడించి పునుగు పిల్లిని చంపి తిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అరుదైన పునుగు పిల్లి గ్రామంలో సంచరించడంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. వెంకటేశ్వరస్వామికి ఎంతో ఇష్టమైన పునుగు పిల్లి తన ఇంట్లోకి రావడంతో ఎంతో అదృష్టంగా వెంకటేశ్వరరావు భావిస్తున్నారు.

కేసీఆర్‌ను కలిసిన సుధీర్‌కుమార్


కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధీర్‌కుమార్

రాంనగర్, ఏప్రిల్ 14 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి మారపెల్లి సుధీర్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. రెండు రోజుల కిందట సుధీర్‌కుమార్‌ను బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అవకాశం దక్కించుకున్న సుధీర్‌కుమార్.. ఆదివారం హైదరాబాద్‌లో కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సుధీర్‌కుమార్ వెంట మాజీ ఎమ్మెల్యే రాజయ్య కూడా ఉన్నారు. రాజయ్య ఎంపీ టికెట్ ఆశించినప్పటికీ సుధీర్ కుమార్‌కు అవకాశం దక్కిన విషయం తెలిసిందే. టికెట్ ఆశించి భంగపడ్డ రాజయ్యను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు. అభ్యర్థి సుధీర్ కుమార్‌తో పాటు రాజయ్య మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు.

బియ్యం దొంగలపై నజర్

- ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా కట్టడికి చర్యలు
- ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం
- దందా చేసే వారి వివరాల సేకరణలో విజిలెన్స్
- పోలీసులు, ప్రజా ప్రతినిధుల ప్రమేయంపై ఆరా
- కేసులు పెట్టేందుకు రంగం సిద్ధం



వరంగల్ క్రైం, ఏప్రిల్ 14 : ప్రజాపంపిణీ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దందా చేసేవారిపై కేసులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా చర్యలకు పూనుకున్న ప్రభుత్వం.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పీడీఎస్ రైస్ కట్టడిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని వరంగల్‌కు పంపింది. పదిరోజులుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రహస్యంగా పర్యటిస్తూ అక్రమార్కుల వివరాలు సేకరిస్తున్నారు. కోట్లలో నడుస్తున్న దందాలో పెద్ద తలకాయలు ఉన్నట్లు సమాచారం ఉండటంతో ఆ కోణంలో కూడా అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల కాళేశ్వరం, ఎల్కతుర్తి, చిల్పూరు ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. యథేచ్ఛగా సాగుతున్న దందా వెనుక పలువురు పోలీసులు, ప్రజాప్రతిధుల సహకారం అందుతుందనే ఆరోపణలున్నాయి. దందాకు సహకరించే వారికి నెలవారీగా మామూళ్లు అందుతాయని అధికారిక సమాచారం.

ప్రజాప్రతినిధులు, పోలీసుల ప్రమేయంపై ఆరా..

ఈ దందాలో ప్రజాప్రతినిధులు, పోలీసుల ప్రమేయంపై రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. హనుమకొండ నుంచి హుజూరాబాద్ వరకు దందా చేస్తున్న ఇద్దరు దళారులకు పలువురు పోలీసులు సహకరించారనే ఆరోపణలున్నాయి. సహకరించిన పోలీసుల వివరాలు విజిలెన్స్ అధికారులు సేకరించినట్లు తెలిసింది. వీరితోపాటు ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా దందా చేసే వారికి అండగా నిలుస్తున్న పోలీసులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతల చిట్టా తయారు చేస్తున్నట్లు సమాచారం. మొత్తంగా ఈ దందాలో ప్రమేయం ఉన్న వారి జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి అప్పగించే పనిలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉన్నట్లు తెలిసింది.

జిల్లా విజిలెన్స్ అధికారుల పనితీరుపై ఆరోపణలు

జిల్లాకు చెందిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తీరుపై పలు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాకు చెందిని కొంతమంది అధికారుల కనుసన్నల్లోనే ఈ దందా సాగుతుందనే విమర్శలున్నాయి. జిల్లాలో పనిచేసే ఒక హెడ్‌కానిస్టేబుల్ అధికారి ఒకే స్థానంలో దశాబ్దకాలంగా పనిచేస్తూ దందా చేసే వారికి అండగా ఉంటున్నాడనే ఆరోపణలున్నాయి. ఈ హెడ్‌కానిస్టేబుల్ పై అధికారులను మేనేజ్ చేస్తాడనే విమర్శలున్నాయి. దందా చేసే వారి నుంచి వసూళ్లు చేసి అధికారులకు స్థాయిల వారిగా ముట్టచెబుతాడనే ప్రచారం ఉంది. జిల్లా అధికారుల తీరు సరిగాలేకనే రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం జిల్లాలో పర్యటిస్తున్నట్లు అధికారిక సమాచారం.

ప్రాంతాల వారిగా దళారులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు ఈ దందా చేస్తూ కోట్లు మూటగట్టుకున్నట్లు తెలిసింది. ప్రాంతాల వారిగా పెత్తనం చెలాయిస్తూ యథేచ్ఛగా పీడీఎస్ రైస్ దందా చేస్తున్నారు.

- భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్‌కు చెందిన ఒక వ్యక్తి వరంగల్, హనుమకొండ జిల్లాలో ఈ దందా చేస్తున్నట్లు తెలిసింది. ఈయనపై గతంలో పీడీ యాక్ట్ కేసు నమోదు అయినట్లు సమాచారం. గతంలో ఒక పోలీస్ కమిషనర్ ఈయనను నగరంలో ఉండకూడదనే ఆంక్షలు సైతం పెట్టినట్లు తెలిసింది. ఆ అధికారి బదిలీ అయ్యాక దందాను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం.
- మంథినికి చెందిన ఒక వ్యక్తి ఈ దందాలో నిష్ణాతుడనే పేరుంది. ఇతడు జిల్లాకు చెందిన విజిలెన్స్ అధికారులను సైతం మేనేజ్ చేస్తాడనే ప్రచారం ఉంది. భూపాలపల్లి, ములుగు ఏరియాల్లో ఇతడి మనుషలతో దందా సాగిస్తున్నట్లు సమాచారం.
- బుద్దారానికి చెందిన మరో వ్యక్తి సైతం ఈ దందా చేస్తాడని తెలిసింది.
- ములుగు జిల్లాకు చెందిన ఒక రైస్ మిల్లు యజమాని పీడీఎస్ రైస్ దందా చేస్తాడని తెలిసింది. తన మనుషలతో గ్రామాల్లోని పీడీఎస్ బియ్యం సేకరించి రైస్‌మిల్లు అడ్డుపెట్టుకుని పెద్దఎత్తున దందా చేస్తాడని సమాచారం.
- మంథనికి చెందిన ఒక వ్యక్తి మహారాష్ట్ర సిరివంచలో రైస్‌మిల్లు నడుపుతూ ఈ దందా చేస్తాడని తెలిసింది. ఇతడి దందాకు ఆ ఏరియా పోలీసులు సహకరిస్తారనే ప్రచారం ఉంది.
- ఇక హనుమకొండ నుంచి హుజూరాబాద్ వరకు ఇద్దరు వ్యక్తులు పీడీఎస్ రైస్ దందా చేస్తూ కోట్లు సంపాదించారనే ఆరోపణలున్నాయి. గ్రామాల నుంచి సేకరించే బియ్యాన్ని కిట్స్ కళాశాల ఏరియాలో, ఓఆర్ఆర్ ఏరియాలో నిల్వచేసి రాత్రి వేళల్లో కొంతమంది పోలీసుల సహకారంతో పొరుగు రాష్ట్రాలకు తరలిస్తారనే ప్రచారం ఉంది. ఈ ఇద్దరిలో ఒక వ్యక్తితో పలువురు పోలీసు అధికారులు సన్నిహితంగా ఉంటూ అతడు ఇచ్చే తాయిళాలు నెలనెల అందుకుంటారనే విమర్శలున్నాయి. ఇలా విచ్చలవిడిగా వరంగల్‌లో అన్ని ప్రాంతాల్లో దందా సాగుతున్నట్లు తెలిసింది. వీరందరి సమాచారం సేకరిస్తున్న రాష్ట్ర విజిలెన్స్ అధికారులు నివేదిక తయారు చేస్తున్నట్లు సమాచారం.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం భూపాలపల్లిలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎన్. రాంచంద్రారావు నివాళులు అర్పించారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

• ములుగు కలెక్టరేట్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య పాల్గొని అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

• టేకుమట్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. గర్మిళ్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్సై గోవికారి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి, ఎలుకటి రాజయ్య, రేణికుంటల సంపత్, ఎంపీటీసీ ఏనుగు తిరుమల, దాసారపు సదానందం, గోపాల్, సంపత్ కుమార్, గొడ్ల కోటి, రాజమల్లు, సంపత్, సదయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

• రేగొండ: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కొలెపాక సాంబయ్య, రొంటాల సదానందం, మైస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

• మల్హర్: మండలంలోని తాడిచర్ల, రుద్రారం, నాచారం తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తాడిచర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. రుద్రారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రకాశ్‌రావు, డైరెక్టర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

• గోవిందరావుపేట: అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు తోకల రాంబాబు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దళిత రత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యామ్‌బాబు మాదిగ ముఖ్య అతిథులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎనుగందుల మొగిలి మాదిగ, పసల సమ్మయ్య మాదిగ, తిప్పనపల్లి సురేష్‌మాదిగ, మునిగాల సాంబయ్యమాదిగ, మేమునూరు అనిల్‌మాదిగ, భరత్ మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా అంబేద్కర్ జయంతి వేడుకలు


ఏటూరునాగారంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఎస్పీ


భూపాలపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే


కేటీపీపీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఈ సిద్ధయ్య

• మహదేవపూర్ రూరల్ : పలిమెల, మహదేవపూర్, కాటారం మండలాల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాటారం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, పోలీసులు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై అభినవ్, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చీమల సందీప్, మహేందర్ యాదవ్, శశికుమార్ గౌడ్, బండం మల్లారెడ్డి, దుర్గం తిరుపతి, గంట అంకయ్య, జిల్లెల యాదవ్, రంజిత్, మంత్రి సునీల్, గడ్డం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

• భూపాలపల్లిటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పండ్లు పంపిణీ చేశారు. సంఘం నిర్వాహకులు జేరుపోతుల సనత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆపిల్ బాలు హాజరై అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధాశ్రమంతో పాటు పలు ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. హరీశ్, రాజ్‌కుమార్, రమేష్, సురేష్, క్రాంతి, విక్రం తదితరులు పాల్గొన్నారు.

• మహదేవపూర్: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సమితి మాజీ అధ్యక్షుడు గోమాస ప్రేమానందం, పంతకాని శ్రీనివాస్, గడ్డం స్వామి, నల్లబూగ ధర్మయ్య, లింగాల రామయ్య, దుర్గం పోషం, రామ్మూర్తి, దేవరావు, ఆకుల శ్రీధర్, కాల్నేని రాములు, పిడుగు బాపు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

• కాకతీయఖని: అంబేద్కర్ జయంతి వేడుకలు సింగరేణి భూపాలపల్లి ఏరియాలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి ఏరియా జీఎం(ఓఎస్‌డీ) హబీబ్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. సిగరేణి బొగ్గు గనులు, వివిధ డిపార్ట్‌మెంట్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అధికారులు షణ్ముకజ్యోతి, అజ్మీరా తుకారాం, శ్యాంప్రసాద్, పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లిలోని పట్టణంలోని కొమురయ్య భవన్‌లో ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ సంఘం బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చిత్ర పటానికి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు బస్టాండ్ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జీఆర్.రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి రేంజ్ అధికారి నరేష్ బస్వ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.

• ఏటూరునాగారం రూరల్: అంబేద్కర్ జయంతి వేడుకలు మండలవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏఎస్పీ మహేష్ గితే అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల చేసి ఘన నివాళులర్పించారు. ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఎస్‌వో రాజ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పలు గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

• చిట్యాల: అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వాదులు, పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. చిత్రపటాలకు పూలమాలలు నివాళ్లు అర్పించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎస్సై శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఎంపీటీసీ దబ్బెట అనిల్, కోఆప్షన్ సభ్యుడు రాజ్‌మహ్మద్, పుల్ల మల్లయ్య, దొడ్డి కిష్టయ్య, రాజేందర్, యుగేందర్, కొమురయ్య, సునీల్, కుమార్, శివశంకర్, బండి రాజమౌళి, కొల్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

• గణపురం: అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో జరిగిన కార్యక్రమంలో సీఈ సిద్ధయ్య, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.


• వాజేడు: మండలంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పార్టీలకు అతీతంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని ధర్మవరంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మోట్లగూడెంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

• ఏటూరునాగారం: మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎమ్డీ. అఫ్జల్‌పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. టీఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు గంపల శివ కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శి ఎమ్డీ. దావూద్, తెలంగాణ మాల మహానాడు, ఎమార్పీఎస్, నేతకాని హక్కుల పోరాట సమితి, బీసీ హక్కుల పోరాట సమితి, డీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలు జరిగాయి.


భూపాలపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సింగరేణి ఓఎస్‌డీ హబీబ్‌హుస్సేన్


ములుగులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


గోవిందరావుపేటలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



WANTED
★ హనుమకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000/- - 14,000/-. 8గం॥ల - 12గం॥లు కలవు. సం.ప్ర॥ సెల్ : 9000463426
AJW-188018

WANTED
★ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను. (IFB ఇండస్ట్రీస్ Ltd., వరంగల్). అర్హత : 10th/ITI/12th Pass, ఆకర్షణీయమైన జీతం, కొత్త వారికి ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ 9000417040, 6305356582
AJW-188058

WANTED
★ హనుమకొండ చౌరస్తాలోని లక్ష్మీప్రియ లాడ్జిలో పని చేయుటకు మేనేజర్ కావలెను. వయస్సు : 50-60 సం॥లు ఉండవలెను. సం.ప్ర॥ సెల్ : 9399994560, 9963715050
AJW-188019

WANTED
★ Wanted Teachers & Telecallers to teach 8th -10th Maths & Science Full time / Part time. Salary:10000/- Summer Programme. Near KUC, HNK. Cont : 9849157056
AJW-188066

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18K. Ph: 9160900024, 9640400073
AJH-002188

EDUCATION
★ తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th, ఇంటర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పి.జి., డైరెక్ట్ ఫైనల్ ఇయర్. 100% పాస్ గ్యారంటీ.ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Cell : 8019383310
AJH-002186

LEASE / RENT
★ వరంగల్ చౌరస్తాకు సమీపంలో కమర్షియల్ షట్టర్లు (10x15 & 10x10) రెంటుకు ఇవ్వబడును. సం.ప్ర॥ సెల్ : 8919692531, 9848113387
AJW-177836

FOR SALE
★ మినరల్ వాటర్ ప్లాంట్ గంటకు 1000 గల ట్యాంక్ 2000 లీటర్ల కెపాసిటి గలది స్టీల్ ట్యాంక్‌తో అమ్మకం కలదు. మహారాజా టేకు మంచం, టేకు సోఫాసెట్టు అమ్మకం. (5000 Sft Slab Area building for lease in Station Raghunathpally). Cont : 9393372666
AJW-159615

KUDA PLOT FOR SALE
★ Oglapur Main Road అతి దగ్గరలో 100 ఫీట్ల రోడ్డు, 40 ఫీట్ల రోడ్ గల KUDA Plots కలవు. ధర 7,500/- నుండి 8,999/- వరకు. సంప్ర॥ సిరి - 6301613156
AJW-188021

PLOTS FOR SALE
★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్ర॥ 9849992488
AJW-5867

PLOTS FOR SALE
★ ఆరేపల్లి ప్రతిమ హాస్పిటల్ & NSR కు దగ్గరలో NH 50 మీటర్ల దూరంలో 150 గ॥ నుండి 1000 గజాల ప్లాట్లు మరియు కమర్షియల్ వ్యవసాయ భూములు అమ్మబడును. సంప్ర॥ 9248113100l
AJW-3845

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్ : 7660008666, 8309035091
AJW-27522

HOUSE FOR SALE
★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కట్టమీద గణపతి టెంపుల్‌కి దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27523

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్ : 7660008666, 8309035091
AJW-27524

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.7989775119
AJH-002185

OLDAGE HOME
★ స్టార్ ఓల్డేజ్ హోమ్/హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥, 12గం॥ వృద్ధులకు, పెద్దవారిని, పేషెంట్లను, చిన్నపిల్లలను చూసుకోవడానికి ఇంటి, వంట పనిచేయుటకు మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లను త్రీప్స్ లను పంపించగలము. సం.ప్ర. 8186926067 & 8977263124
AJW-5866

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ఇక్కడంతా షరా 'మామూలే..'

జోరుగా ఖాకీల వసూళ్ల దందా !

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 14 : పేకాట, కోడి పందాల స్థావరాలు, బెల్ట్‌షాపులు, వన్యప్రాణుల మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే సమాచారం అందడమే ఆలస్యం.. ఆ కానిస్టేబుళ్లు క్షణాల్లో అక్కడ వాలిపోతారు. లాఠీ ఝుళిపించి తమ ప్రతాపాన్ని చూపుతారు. వాహనాలు కంట పడగానే వాటిని ఆపేస్తారు. సరైన ధ్రువీ కరణ పత్రాలు లేని వాహనదారులపై కన్నెర్రజేస్తారు. అయితే.. ఇదంతా వారి విధుల్లో భాగంగానే అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఈ నేరాలను బూచిగా చూపించి వారు బేరసారాలకు దిగుతారు. మనీ లేదా మందు ఇస్తే చాలు.. 'బారా ఖూన్ మాఫ్' అన్నట్టు వదిలేస్తారు. ఇవి రెండూ కాదంటే కేసులు నమోదు చేస్తారు. ఈ తతంగం ఎక్కడో కాదు.. మహదేవపూర్ మండలం కేంద్రంలో కొనసాగుతోందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. అసాంఘిక కార్యకలపాలపై ఉక్కుపాదం మోపా ల్సిన ఖాకీలే కొందరు వాటికి ఊతం అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

మహదేవపూర్ సర్కిల్‌లో పనిచేసే పలువురు కానిస్టేబుళ్ల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ పనిచేసే సీఐ, ఎస్సైలకు తరచూ బదిలీలు అవుతుండగా కానిస్టేబుళ్లకు మాత్రం స్థాన చలనం లేక తాము ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్టు వారు వ్యవహరి స్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఇన్‌ఫార్మర్లుగా పెట్టుకుని వసూళ్ల పర్వానికి తెరలేపుతున్నారని తెలుస్తోంది.

ఇటీవల ఓ అడవి జంతు మాంసం విక్రయాన్ని అడ్డుకున్న కానిస్టేబుళ్లు నేరస్థులను వదిలేసి ఇతరులను కేసులో ఇరికించారనే చర్చ జోరుగా సాగు తోంది. మందుతో విందు ఇచ్చిన వారిని వదిలేసి అమాయకులను బలిపశువు చేశారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నమే అడవి జంతు మాంసం అక్రమంగా విక్రయిస్తున్నారని తెలుసుకున్న ఆ కానిస్టేబుళ్లు అక్కడి చేరుకుని బేరసారాలు సాగించారని తెలిసింది. సాయంత్రం కల్లా ప్రధాన సూత్రదారుడు మందు, మాంసంతో విందు ఇవ్వడంతో వదిలేశారని సమాచారం. అలాగే మండలంలో పలుచోట్ల రహస్యంగా నిర్వహించే పేకాట స్థావరాలకు ఈ కానిస్టేబుళ్లే బాస్‌లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థావరాలపై దాడులు జరగడానికి ముందే పేకాటరాయుళ్లకు సమాచారాన్ని చేరవేస్తున్నట్లు సమాచారం. ఇందుకు మామూళ్లు ముడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల వాహన తనిఖీల్లో మద్యం తాగి పట్టుబడ్డ ఓవ్యక్తికి ఎలాంటి ఫైన్ విధించకుండా ఓ కానిస్టేబుల్ మేనేజ్ చేశాడు. పైగా 'బాటిల్ రెడీ చెయ్.. తనిఖీలు పూర్తవ్వగానే వస్తా..' అంటూ ఆ వ్యక్తికి చెప్పి పంపించినట్లు తెలిసింది.

నిషాలో జోగిన 'నిఘా'

మహదేవపూర్ సర్కిల్ పరిధిలో పనిచేసే నిఘా విభాగానికి చెందిన ఓ కానిస్టేబుల్ మద్యం తాగే వీడియో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బెగ్లూర్ శివారు ప్రాంతంలోని ఓ బహిరంగ ప్రదేశంలో మద్యం, తెల్ల కల్లు తాగుతూ కనిపించడం కలకలం రేపుతోంది. ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసే ఇలా వ్యవహరించడం ఏమిటని ఆ వీడియోను వీక్షించిన వారు విస్మయం వ్యక్తం చేశారు.

డోంట్ వర్రీ.. నేనున్నాగా..

అక్రమాలను ఆదాయంగా మలుచుకునే ఈ కానిస్టేబుళ్లకు నిఘా (ఎస్‌బీ) విభాగానికి చెందిన మరో కానిస్టేబుల్ అండగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. గ్రామాల్లో ఎక్కడ ఏం జరిగినా తొలుత ఇతడికి సమాచారం అందిస్తారట. ఆపై అక్రమ వసూళ్లకు పాల్పడతారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినందుకు ఎవరైనా పోలీసు శాఖకు ఫిర్యాదు చేసినా తమకు ఎలాంటి భయం లేదన్నట్టు కానిస్టేబుల్స్ వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. వారికి నిఘా విభాగానికి చెందిన ఆ కానిస్టేబులే అభయం ఇస్తుంటాడని వినికిడి. 'మీ మీద ఎవరైనా కంప్లయింట్ చేస్తే ఎంక్వైరీ చేసేది నేనే.. రిపోర్టు పాజిటివ్‌గా మలిచే బాధ్యత నాదే..' అని అతడు భరోసా ఇస్తుంటాడని ప్రచారం సాగుతోంది.

ఇదంతా జరుగుతున్నా ఉన్నతాధికారులు మౌనం ప్రదర్శించడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కానిస్టేబుల్స్ చేసే పనులకు పోలీసు శాఖకు చెడ్డపేరు వస్తోందని పలువురు సహోద్యోగులు, మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కానిస్టేబుళ్ల తీరుపై పలుసార్లు ఆయా పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోక పోగా పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా హోంగార్డులను బదిలీ చేసి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మా దృష్టికి రాలేదు : రాజేశ్వర్‌రావు, మహదేవపూర్ సీఐ


కానిస్టేబుళ్లు వసూళ్లకు పాల్పడున్నట్టు ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. ఒకవేళా ఎవరైనా అలాంటి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు. చట్టానికి ఎవరూ అతీతులు కాదు.. కఠిన చర్యలు తీసుకొని తీరుతాం.

సొంతగూటికి రాజయ్య

5వ పేజీ తరువాయి


తీసుకోవద్దు అంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. నియోజకవర్గ మహిళా నాయకులు ఏకంగా గాంధీభవన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధిష్ఠానానికి వినతిపత్రాలు అందించారు. అయినప్పటికీ రాజయ్య సీఎం రేవంత్ రెడ్డిని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, దామోదర రాజనర్సింహను కలిసి పార్టీ చేరిక అంశమై చర్చించారు. అయినా రాజయ్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చి 13న వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను కడియం కావ్యకు ఇస్తున్నట్లు ప్రకటించారు. తదనంతరం మార్చి 28న బీఆర్ఎస్ పార్టీ నుంచి తాను పోటీ చేయనని కావ్య టికెట్‌ను నిరాకరిస్తూ కేసీఆర్‌కు లేఖ రాశారు. మార్చి 29న కాంగ్రెస్ నాయకులు కడియంను పార్టీలోకి ఆహ్వానించడం, 31న కడియం శ్రీహరి, కావ్య రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఏప్రిల్ 1న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ప్రకటించడం వరుసగా జరిగిపోయాయి. అప్పటి నుంచి రాజయ్య బీఆర్ఎస్ పార్టీ తనకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇస్తే తిరిగి పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. ఈ నెల 12న ఎంపీ టికెట్ రాజయ్యకు ప్రకటిస్తారనే వార్తలు రావడంతో రాజయ్య ఎర్రవెల్లికి వెళ్లారు. కాని చివరికి కేసీఆర్ హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ పేరును ప్రకటించడంతో రాజయ్య ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను కలువకుండానే వెనుదిరిగారు. చివరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజయ్య ఆదివారం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

బీఎస్పీకి నారాయణరెడ్డి రాజీనామా



మహదేవపూర్ రూరల్ (కాటారం), ఏప్రిల్ 14 : బీఎస్పీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆపార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి చల్ల నారాయణరెడ్డి శనివారం ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్‌కు పంపారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణమాలు, కొన్ని వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించిన బీఎస్పీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మైనారిటీ సెల్ కో ఇన్‌చార్జిగా ఖలీల్



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : కాంగ్రెస్ మైనారిటీ సెల్ మహబాబాద్ పార్లమెంటరీ నియోజ కవర్గ కో ఇన్‌చార్జిగా మహ్మద్ ఖలీల్ అహ్మద్ నియా మకమయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అనుబంధ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంటరీ నియోజకవర్గ అబ్జర్వర్‌గా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మహ మూద్‌ఖాన్ నియామకమయ్యారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్‌గా షేక్‌ఖలీల్, భద్రాచలానికి మహ్మద్ సింధా, మహబూబాబా ద్‌కు యాకూబ్‌పాషా నియామకమయ్యారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి : డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

మహదేవపూర్ రూరల్(కాటారం), ఏప్రిల్ 14: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కాటారంలోని ఓ ప్రైవేటుపాఠశాలలో ఆదివారం నిర్వహించిన గ్రాడ్యూ యేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని అన్నారు. విద్యార్థులను ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు సన్మార్గంలో నడిపించాల న్నారు. ఈకార్యక్రమంలో జనగామ కరుణాకర్ రావు, కార్తీక్‌రావు, కృషిత తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

గణపురం, ఏప్రిల్ 14: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని చెల్పూరులో పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మట్లాడారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతదన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, దేనికి ఓటు వేసినా నష్టపోతారని వ్యాఖ్యానించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్, కావటి రవి, సూర్యనేని తిరుమల్‌రావు, కోఆప్షన్ సభ్యుడు చోటేమియా, గణపురం సొసైటీ చైర్మన్ కుమార్, రాజయ్య, దూడపాక శంకర్, పొట్ల నగేష్, సంపత్‌రావు, సుధాకర్, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.